క్యాలెండర్ ఆవిష్కరణ

కురుమ సంఘం నాగోల్ డివిజన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వస్పరి శంకర్, సిద్దాల శంకర్, వస్పరి మల్లేశ్, యెగ్గె కుమార్, యెగ్గె భిక్షపతి, సిద్దాల బాలప్ప, మైల కుమార్, సిద్దాల వెంకట్, మైల శ్రీనివాస్, యెగ్గె ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. **- అబిడ్స్, జనవరి 1**

శుభాకాంక్షలు

మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు సోమవారం నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ కో– ఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్ అగర్వాల్, నరేందర్ బిల్లం, ధరమ్ వీర్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, జనవరి 1**

నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్‌ను తన చాంబర్‌లో కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న దవాఖాన ఆర్ఎంవో డాక్టర్ ఎండీ రఫీ. **- సుల్తాన్‌బజార్, జనవరి 1**

స్వచ్ఛందంగా ముందుకు రావాలి

ప్రజలకు సేవ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ పిలుపునిచ్చారు. టోలిచౌకి, లంగర్‌హౌస్ డివిజన్లలోని నీరజ కాలనీ, మొఘల్ నగర్‌లో చర్చిల్లో సోమవారం చర్చి ప్రతినిధులు క్రిస్మస్, నూతన సంవత్సరం పురస్కరించుకుని కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్ల ప్రతినిధులు మహ్మద్ హరూన్ ఫర్హాన్, వజీ ఉజ్జమాసిద్ధిఖీలతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసి కానుకలను అందజేశారు. **- మెహిదీపట్నం, జనవరి 1**

లంగర్‌హౌస్‌లో ఎమ్మెల్యే పర్యటన

అబిడ్స్, జనవరి 1 : లంగర్‌హౌస్ డివిజన్‌లో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అఫ్సర్ కాలనీ, మొఘల్‌నగర్ ప్రాంతాల్లో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జామసిద్ధిఖీ పలు సమస్యలను విన్నవించారు. సీవరేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

కుస్తీ పోటీల్లో బాలుడికి కాంస్యం

జాతీయ స్కూల్స్ గేమ్స్ పోటీల్లో భాగంగా ఢిల్లీలో జరుగుతున్న కుస్తీ పోటీల్లో నగర బాలుడు 97 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించాడు. నాంపల్లి వ్యాయమశాలలో రతన్‌సింగ్ వస్తాద్ వద్ద తర్ఫీదు పొందుతున్న మెండ రోహిత్ యాదవ్ తెలంగాణ తరపున రెజ్లింగ్ నేషనల్ స్కూల్ గేమ్స్ 2023 – 24లో తన పోరాట పటిమతో పతకాన్ని గెలిచాడు. ఈ సందర్భంగా బాలుడిని కోచ్ కట్ట శ్రీనివాస్ అభినందించారు. **- అబిడ్స్, జనవరి 1**

రెండేండ్ల పాటు ఉత్సవాలు నిర్వహిస్తాం

సుల్తాన్‌బజార్, జనవరి 1 : తెలంగాణ రాష్ట్రంలో రెండేండ్ల పాటు మహర్షి దయానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మహర్షి స్వామి దయానంద్ సరస్వతీస్ 200 వ జయంతి వార్షిక వేడుకల కేంద్ర ప్రభుత్వ నిర్వహణ కమిటీ తెలంగాణ ఆర్యసమాజ్ సభ్యుడు డాక్టర్ డి.ధర్మతేజ అన్నారు. సోమవారం సుల్తాన్‌బజార్‌లోని ఆర్య కన్యా విద్యాలయంలో ధర్మతేజ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఆర్య సత్యాగ్రహ ఉద్యమంలో బలిదానమైన అమరవీరుల స్మారకార్థం భవనాన్ని నిర్మించడంతో పాటు ఉద్యమంలో ఆర్యసమాజ్ పాత్రపై పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తీర్మానం జరిగిందన్నారు. ఇంటింటా యజ్ఞం కార్యక్రమాన్ని చేపట్టి 200 స్లమ్ ఏరియాలు,దళిత వాడల్లో సామూహిక యజ్ఞం నిర్వహించడంతో పాటు 200 పాఠశాలలు, కళాశాలలో మహర్షి దయానందుడి జీవిత చరిత్రపై వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 4 హైదరాబాద్‌లో మహర్షి దయానంద జయంతి

మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వ నిర్వహణ కమిటీ తెలంగాణ ఆర్య సమాజ్ సభ్యుడు ధర్మతేజ

ఊరేగింపు, బహిరంగ సభను నిర్వహించేందుకు నిర్ణయించడమైందని తెలిపారు. నల్లగొండ జిల్లాలో 200 యజ్ఞ కుండములతో బృహత్ యజ్ఞం నిర్వహించుట, గో ఆధారిత ప్రాకృతిక వ్యవసాయంపై ప్రచారం చేయడంతో పాటు రైతులకు 200 మండలాల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆర్య వీరదళ్ యువత నిర్మాణ శిబిరాలను నిర్వహించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. కార్యక్ర మంలో నిర్మలానంద యోగ భారతి, ఆచార్య నరేంద్ర, ప్రభాకర్ శర్మ, డాక్టర్ శ్యాం ప్రసాద్, డాక్టర్ విద్యాధర, సోంనాథ ధర్మపాల్, నాథనం కృపాకర్ పాల్గొన్నారు.

3న సావిత్రీబాయి ఫూలే జయంతి

రవీంద్రభారతి, జనవరి 1 : సావిత్రీబాయి ఫూలే ఫౌండేషన్, ఎంబీసీ, డీఎన్‌టీ సంఘాల ఆధ్వర్యంలో జనవరి 3 న ప్రథమ భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే జయంతిని రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని 26 బీసీ కులాల పోరాట సమితి చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఆళ్ల రామకృష్ణ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రాజా సింగ్, ఆది శ్రీనివాస్, పాయల్ శంకర్, రామారావు పటేల్, గంగుల కమలాకర్,వి.ప్రకాశ్‌గౌడ్, దానం నాగేందర్ విచ్చేయనున్నట్లు రామకృష్ణ తెలిపారు.

అనాథాశ్రమంలో న్యూ ఇయర్ వేడుకలు

సుల్తాన్‌బజార్,జనవరి 1 : ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను అనాథాశ్రమ చిన్నారులతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయిస్టర్ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ సింగాడే అన్నారు. సోమవారం ఆయన నగరంలో న్యూ ఏజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమంలోని పిల్లలకు పండ్లు, స్టేషనరీ పంపిణీ చేశారు. చిన్నారులతో కలిసి ఆడుతూ, పాడుతూ వారిని అలరించి వేడుకలను జరుపుకున్నారు. సమాజంలో ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు. నేటి యువత అధికంగా పార్టీలకు ఇష్టపడే తత్వం ఉన్న తరుణంలో అనాథ చిన్నారులతో గడపడానికి వచ్చిన ఆయిస్టర్ సంస్థ సభ్యులను న్యూ ఏజ్ వెల్ఫేర్ యాజమాన్యం అభినందించింది. కార్యక్రమంలో ఆయిస్టర్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి షేక్ సొహైల్, రాష్ట్ర కార్యనిర్వాహణ అధికారి కాసర్ల రజిత, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఆయిస్టర్ యూనిట్ సభ్యురాలు దరక్షణ్ ఫాతిమా, నిజాం కళాశాల బాడీ సభ్యులు మైలారపు అరవింద్, జి.కిరణ్, వైష్ణవి, సతీశ్, పల్లవి, శృతి, ఐశ్వర్య, విద్యలక్ష్మి పాల్గొన్నారు.

అనాథ చిన్నారులతో వేడుకలో పాల్గొన్న ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ సింగాడే, సభ్యులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును సోమవారం తెలంగాణ భవన్‌లో నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **- అబిడ్స్, జనవరి 1**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును సోమవారం తెలంగాణ భవన్‌లో నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోప అభిషేక్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **- మెహిదీపట్నం, జనవరి 1**

గవర్నర్ తమిళిసైకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర అక్షింతలు అందజేత

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు సోమవారం సాయంత్రం అయోధ్య రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర సభ్యులు రాజ్‌భవన్‌లో కలిసి అక్షింతలను అందజేశారు. జనవరి 15 వరకు నిర్వహించే సంపర్క అభియాన్ కార్యక్రమాన్ని గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. విశ్వహిందూ పరిషత్ బాధ్యులు సురేందర్‌రెడ్డి, పండరీనాథ్, జగదీశ్వర్, డాక్టర్ రామ్‌సింగ్, నరసింహమూర్తి, సునీత రామ్మోహన్ రెడ్డి, భాను ప్రసాద్, పగడాకుల బాలస్వామి, శివరాములు, పద్మశ్రీ వాణి సక్కుబాయి, సింధుజ, అనిల్ పాల్గొన్నారు. **- అబిడ్స్, జనవరి 1**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 56 మంది వాహనదారులు

సుల్తాన్‌బజార్, జనవరి 1 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని డిసెంబర్ 31 అర్ధరాత్రి ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో 56 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. వారిలో ద్విచక్ర, ఆటోలు, కార్ల వాహనదారులు ఉన్నారు.

సంక్రాంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

కార్వాన్ నియోజకవర్గం, నానల్‌నగర్ డివిజన్ ఇందిరానగర్ ఫ్లోర్‌మిల్ సమీపంలో ఉన్న కోవెల రంగనాయక స్వామి ఆలయంలో జనవరి 14,15,16 తేదీల్లో సంక్రాంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల కరపత్రాలను ఆదివారం ఆలయ ఈవో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ మాజీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ మాజీ సభ్యులు జనార్దన్, నర్సింగ్ రావు, జగన్నాథం, కోయల్‌కార్ శ్రీనివాస్, గుంటి విజయ్‌బాబు, శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, జనవరి 1**

ఏటీఎంల వద్ద దోచుకుంటున్న ఇద్దరి అరెస్ట్

మెహిదీపట్నం, జనవరి 1 : ఏటీఎంల వద్ద దోచుకుంటున్న ఇద్దరిని హుమాయూన్‌నగర్ పోలీసులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్, అదనపు ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణతో కలిసి వివరాలు వెల్లడించారు. హర్యానకు చెందిన మహ్మద్ అమర్ అలియాస్ అమర్ ఖాన్, అక్రం ఖాన్ గతేడాది డిసెంబర్ 26న మెహిదీపట్నంలో ఏటీఎం వద్ద ఓ మహిళ వద్ద డబ్బులు తీసి ఇస్తామని కార్డు తీసుకున్నారు. ఆమెకు వేరే కార్డు ఇచ్చి పంపించారు. ఆమె వెళ్లిన తర్వాత డబ్బులు డ్రా చేశారు. దీనిపై సదరు మహిళ హుమాయూన్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. విచారణ చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో సోమవారం సాయంత్రం వీరిద్దరిని నాంపల్లిలో ఓ లాడ్జిలో పట్టుకున్నారు. వారిని పీఎస్‌కు తరలించి విచారించగా వివరాలు పోలీసులకు చెప్పారు. వీరి వద్ద నుంచి రూ. 65 వేలు, రెండు సెల్‌ఫోన్లు, వివిధ బ్యాంకులకు చెందిన 60 ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉన్నది.